సాక్షి విజయనగరం

సోమవారం । 22 । ఏప్రిల్ । 2024



రుణమాఫీ పేరుతో మాయ!

అరుగాలం శ్రమించి అందరికీ అన్నంపెట్టే రైతన్నను చంద్రబాబు ప్రభుత్వం చులకనగా చూసింది. రుణాలు మాఫీ హామీని నెరవేర్చకుండా మోసం చేసింది.

- 8లో



ఆర్టీసీ డ్రైవర్‌కు వడదెబ్బ

శ్రీకాకుళం డిపో పల్లెవెలుగు బస్సు భామిని మండలంలోని బాలేరు-దిమ్మిడిజోల గ్రామాల మధ్య ఏజీ రోడ్డు పక్కగా ఒరిగిపోయింది.

- 8లో



ఊరటనిచ్చిన వర్షం

బొండపల్లి: దత్తిరాజేరు, బొండపల్లి, గజపతినగరం తదితర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం 3 గంటల సమయంలో వర్షం కురిసింది. ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది.

న్యూస్‌రీల్

సీఎం సిద్ధం సభ ఏర్పాట్ల పరిశీలన



సభాస్థలి వద్ద నాయకులకు సూచనలిస్తున్న జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 23న జిల్లాకు తొలిసారి విచ్చేస్తున్న సందర్భంగా విజయనగరం మండలం చెల్లూరు వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ డిప్యూటీ కోఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు. ముఖ్యమంత్రి బస్సుయాత్రలో భాగంగా జిల్లా కేంద్రం సమీపం చెల్లూరు వద్ద మేమంతా సిద్ధం భారీ బహిరంగ సభను మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నారు. జిల్లా నలుమూలల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, భారీ ఎత్తున ప్రజలు తరలురానున్న నేపథ్యంలో సభా స్థలం వద్ద నిర్వహిస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు నిర్వహించాలని నాయకులకు సూచనలు చేశారు.

కనకమహాలక్ష్మికి పంచామృతాభిషేకం



చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మవారికి పంచామృతాలతో ఆదివారం అభిషేకా లు చేశారు. ఉద యం 4 గంటల నుంచే పంచామృత క్షీరాభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించా రు. అధిక మంది భక్తులు అమ్మవారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సజావుగా ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష

విజయనగరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి సంబంధించిన పరీక్ష జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 14 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 3,669 మంది హాజరుకావాల్సి ఉండగా 502 మంది గైర్హాజరుతో 3,167 మంది మాత్రమే పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రాలను డీఈఓ ఎన్.ప్రేమకుమార్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి.సన్యాసిరాజు, వివిధ మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ తెలిపారు.



కొత్తవలస మండలం రెల్లి గ్రామంలో ఒకే చోట నిర్మించిన ప్రభుత్వ భవనాల సముదాయం

ప్రగతి కోట

- ఐదేళ్లలో రూపురేఖలు మారిన ఎస్.కోట నియోజకవర్గం
- ప్రతి ఇంటా 'నవరత్న' వికాసం
- సుమారు రూ.750 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాల కింద 70,2914 మందికి రూ.2,335 కోట్ల ఆర్థిక ప్రయోజనం
- కొత్తగా సమకూరిన మౌలిక సదుపాయాలు
- దీర్ఘకాలిక సమస్యలకూ పరిష్కారం

ఎస్.కోట/ఎల్.కోట:

ఆంధ్రా ఊటీకి ముఖద్వారంగా.. పచ్చని పొలాలు, పరిశ్రమలతో అభివృద్ధి చెందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న నియోజకవర్గం ఎస్.కోట. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి టంగు టూరి ప్రకాశం పంతులను అందించిన నియోజకవర్గం ఇది. నాటి నుంచి నియోజకవర్గంలో 17 సార్లు ఎన్నికలు జరగ్గా.. శాసనసభకు ఎంతో మంది ఉద్దండులను పంపించిన చరిత్ర ఎస్.కోటకు ఉంది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత 2019–2024 మధ్య కాలంలో ఎన్నడూలేనివిధంగా కోటలో ప్రగతి వెలుగులు ప్రకాశిస్తున్నాయి. ఇంటింటా 'నవరత్న' వికాసం స్పష్టంగా కనిపిస్తోంది. వివిధ సంక్షేమ పథకాల కింద 70,2914 మందికి రూ.2,335 కోట్ల ఆర్థిక ప్రయోజనం సమకూరింది. సుమారు 2,15,623 మంది ఓటర్లు, 4 లక్షల పైబడి జనాభా కలిగి జామి, ఎల్.కోట, కొత్తవలస, వేపాడ, శృంగవరపుకోట మండలాలతో జిల్లాలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ప్రగతి పథంలో పయనిస్తోంది. సుమారు రూ.750 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు సాగుతున్నాయి.



• ప్రజారోగ్యానికి పెద్దపీట

నియోజకవర్గం పరిధిలోని కొత్తవలస, వియ్యంపేట, లక్కవరపుకోట, జామి, అలమండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం కొత్త భవనాలను నిర్మించింది. ఒక్కో భవనానికి రూ.1.65 కోట్ల చొప్పున రూ.8.25కోట్లతో నిర్మాణాలు పూర్తి చేసింది. శృంగవరపుకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను స్థాయి పెంచి ఆధునీకరించింది. లక్కవరపుకోట మండలంలో అదనంగా ఖ్లోపల్లి గ్రామం వద్ద నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.



లక్కవరపుకోటలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీహెచ్‌సీ భవనం

75 సచివాలయాల పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లను నిర్మించి ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించింది.

• నాడు-నేడు అనేలా..

పేద, మధ్యతరగతి పిల్లలు చదుకునే సర్కారు బడులను నాడు-నేడు నిధులతో ప్రభుత్వం అందంగా ముస్తాబు చేసింది. ఆహ్లాదకరంగా తీర్చిదిద్దింది. అవసరమైన చోట అదనపు భవనాలను నిర్మించింది. నాడు-నేడు మొదటి ఫేజ్‌లో 128 పాఠశాలను రూ.20.80 కోట్లతో అభివృద్ధి చేసింది. రెండో ఫేజ్ లో 111 పాఠశాలలకు రూ.11.24 కోట్లతో ఆధునిక సొబగులు అద్దింది. అలాగే, 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్ కలిగిన



నాడు-నేడు పథకంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిన ఎల్.కోట మండలం సీతారాంపురం ప్రాథమిక పాఠశాల

అత్యాధునిక ట్యాబ్‌లను అందజేసి సాంకేతిక విద్యను ప్రోత్సహిస్తోంది.

'గడప గడప'నా అభివృద్ధి

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గంలో రూ.13.6 కోట్ల ఖర్చుతో 615 అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టింది.
- సుమారు 22 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, కాలువలను రూ.12.97 కోట్ల ఖర్చుతో నిర్మించింది.
- రూ.19.5 కోట్ల వ్యయంతో 18 చోట్లు బీటీ రోడ్లను ఏర్పాటు చేసింది.
- గిరిజన ప్రాంతాల్లో నాలుగు రోడ్ల ఏర్పాటుకు రూ.13.66 కోట్లను మంజూరు చేసింది.
- రూ.6 కోట్ల ఖర్చుతో లక్కవరపుకోట మండలం రేగ గ్రామ సమీపంలో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ప్రత్యక్షంగా 60 మందికి, పరోక్షంగా 3 వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పించింది. చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తోంది.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోన్‌రెడ్డి ప్రోత్సాహంతో శృంగవరపుకోట నియోజకవర్గంలో ఐదేళ్లుగా ప్రజలకు సంతృప్తికరంగా అభివృద్ధి, సంక్షేమ పాలన అందించ గలిగాను. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గంలోని 94 సచివాలయాల పరిధిలో 85 వేల కుటుంబాలను ప్రత్యక్షంగా కలిశాను. వారి బాగోగులు తెలుసుకున్నాను. ప్రభుత్వం ప్రతీ సచివాలయానికి ఇచ్చిన రూ.20లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టాం. మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లును వేశాం. ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను జగనన్న పాలనలో పరిష్కరించుకోగలిగాం. ఎంతో మంది అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పరిహారం అందించగలిగాను.

– కడుబండి శ్రీనివాసరావు, శృంగవరపుకోట ఎమ్మెల్యే

• చేరువైన సేవలు

గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సిద్ధించేలా ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో 94 సచివాలయాలు.. 87 ఆర్బీకేలు, 75 విలేజ్‌హెల్త్ క్లినిక్‌లు, ఇతర భవనాలు కలిపి మొత్తంగా 259 భవనాలను రూ 66.49 కోట్ల ఖర్చుతో ప్రభుత్వం నిర్మించింది.

- రైతులకు నాణ్యమైన సేవలందించేందుకు కొత్తవలస మండల కేంద్రంలో రూ.75 లక్షలతో డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటుచేసింది.
- కొత్తవలస మార్కెటింగ్ కమిటీ ఆధ్వర్యంలో 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గొడౌన్ నిర్మిణానికి రూ.1.20కోట్ల నిధులను వెచ్చించింది.





లక్కవరపుకోట మండలం గంగుబూడి గ్రామం సమీపంలో అందంగా కనిపిస్తున్న వైఎస్సార్ జగనన్నకాలనీ (ఇన్‌సెట్లో) రూ.6కోట్లతో ఎల్.కోట మండలం రేగ గ్రామంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్

సొంతింటి కల నెరవేరింది

నియోజకవర్గం పరిధిలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 112 వైఎస్సార్ జగనన్న లేవుట్‌లను ఏర్పాటు చేసి 3,453 మందికి ఇళ్ల స్థలాలు అప్పగించింది. వీటి మార్కెట్ విలువ రూ.45 కోట్లు పైనే ఉంటుంది. కాలనీల్లో విద్యుత్, తాగు నీరు, డ్రైనేజీలకు పెద్దమొత్తంలో నిధులు ఖర్చుచేసింది. సొంత స్థలాలు కలిగిన 6,317 మందికి ఇళ్లను మంజూరు చేసింది. ఇంటి నిర్మాణానికి రూ.1.80లక్షలు చొప్పున అందజేస్తోంది. ఇప్పటి వరకు పేదల ఇళ్ల నిర్మాణాలకు రూ.109 కోట్లు వెచ్చించింది. పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోంది.

• ఇంటింటికీ తాగునీరు

నియోజకవర్గంలోని 94 సచివాలయాల పరిధిలోని గ్రామాలకు జల్‌జీవన్ మిషన్ పథకం కింద సుమారు రూ.268 కోట్లతో ఇంటింకీ కుళాయిలను ఏర్పాటుచేసి తాగునీటి సదుపాయం కల్పించింది. దీనికోసం ప్రత్యేకంగా తాగునీటి ట్యాంకులను ప్రభుత్వం నిర్మిస్తోంది.



ఎల్.కోట గ్రామంలో ఇంటింటికీ కుళాయిలను ప్రారంభించిన అధికారులు (ఫైల్)



కొత్తవలస: బలిఘట్టాంలో ఆర్‌బీకే

ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు కలిగిన లబ్ధి

పథకం పేరు	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
రైతు భరోసా	42,288	250
సున్నావడ్డీ పంట రుణాలు	23,879	3
పంటల బీమా	8,041	6
వైఎస్సార్ యంత్రసేవ	456	2
పంటనష్ట పరిహారం	613	2
జగన్ అన్న పాలవెల్లువ	3,000	23
జగన్ అన్న జీవక్రాంతి	359	3
గడ్డి విత్తనాలు	4,031	0
పశుదాణా	3,111	1
జగనన్న గోరుముద్ద	89,078	15
జగనన్న అమ్మఒడి	91,116	137
జగనన్న విద్యాకానుక	22,344	15
వైఎస్సార్ పెన్షన్ కానుక	43,211	570
వైఎస్సార్ చేయూత	20,598	73
జగనన్న తోడు (వడ్డీ)	15,094	01
జగనన్న తోడు	13,088	13
వైఎస్సార్ సున్నావడ్డీ	73,193	20
బ్యాంకు లింకేజీ	48,629	699
వైఎస్సార్ ఆసరా	60,427	114
ఉన్నతి	1,432	6
వైఎస్సార్ బీమా	585	10
స్త్రీ నిధి	8,185	122
విద్యాదీవెన	28,234	53
వసతి దీవెన	26,908	25
పాస్టర్స్ గౌరవవేతనం	21	01
ఇమామ్స్ గౌరవవేతనం	26	01
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	36,225	72
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	21,440	74
వైఎస్సార్ వాహనమిత్ర	10,398	10
జగనన్న చేదోడు	2,764	10
వైఎస్సార్ కాపునేస్తం	418	02
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	823	02



గడపగడపకు మన ప్రభుత్వంలో కొత్తవలస మండలంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు



కొత్తవలస మండలం ముసిరాం-కొత్తభూమికి నూతనంగా వేసిన బీటీ రోడ్డు

జగన్ మామ చలవే..!

- పేదపిల్లల భవితకు జగనన్న విద్యా 'కానుక'
- ప్రభుత్వ' పాఠశాల విద్యార్థుల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం
- తల్లిదండ్రులకు తగ్గిన ఆర్థికభారం
- జిల్లాలో ఏటా సుమారు 1,45,884 మంది విద్యార్థులకు లబ్ధి

టక్కూ, టై.. బూటులతో పుస్తకాల బ్యాగ్‌ను వెనుక తగిలించుకుని దర్జాగా పాఠశాలకు వెళ్తున్న పాఠశాల పిల్లలను చూసి తల్లిదండ్రులు మురిసిపోతున్నారు. నాడు-నేడు నిధులతో అందంగా ముస్తాబైన పాఠశాలల్లో జగనన్న సమకూర్చిన విద్యాకిట్లతో చక్కగా చదువుకుంటున్న విద్యార్థులపై ఆశలు పెంచుకుంటున్నారు. మంచిరోజులు వచ్చాయని, పిల్లల భవిత బంగారమవుతోందంటూ సంబరపడుతున్నారు. ఇదంతా జగనన్న చలవే అని ధీమాగా చెబుతున్నారు.

విజయనగరం అర్బన్:

పేదపిల్లలకు తాను ఇచ్చే ఆస్తి చదువే అని ప్రతి సందర్భంలోనూ గర్వంగా చెబుతూ.. నాడు-నేడు కార్యక్రమం అమలు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు బహుమతిగా 'జగనన్న విద్యాకానుక'ను ఏటా విద్యాసంవత్సరం ఆరంభంలో అందిస్తున్నారు. విద్యార్థుల చదువుకు అవసరమయ్యే వస్తువులన్నింటినీ కిట్ల రూపంలో సమకూరుస్తున్నారు.

కిట్‌లో తొమ్మిది రకాల వస్తువులు..

ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకూ చదివే విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లలో ఒక ఏడాదికి సరిపోయేలా మూడు జతల యూనిఫాం దుస్తులు(క్లాత్), బూట్లు, రెండు జతల సాక్సులను ప్రభుత్వం ఇస్తోంది. దీంతోపాటు బెల్టు, ఒక సెట్ పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, డిక్షనరీ, స్కూల్ బ్యాగ్..ఇలా తొమ్మిది రకాల వస్తువులను పాఠశాలలు తెరిచేరోజునే అందజేస్తున్నారు. యూనిఫాం కుట్టించుకునేందుకు మూడు జతలకు రూ.120 చొప్పున తల్లుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నారు. కరోనా సమయంలో మాస్కులను కూడా పంపిణీ చేశారు.



జగనన్న విద్యాకానుక కిట్లు

ఒకటో తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు బొమ్మలతో కూడిన పిక్టోరియల్.. ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలను అందజేశారు.

చదువు భారాన్ని తగ్గించి..

గతంలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులే చక్కని యూనిఫాం, బూట్లతో చక్కగా తయారై వెళ్లేవారు. జగనన్న ప్రభుత్వంలో ప్రైవేట్ స్కూల్స్‌కు దీటుగా విద్యార్థులు వెళ్తున్నారు. జగనన్న విద్యాకానుకతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేలాది పేద కుటుంబాలకు చదువు ఖర్చు భారాన్ని తగ్గించారు. పిల్లలు, తల్లిదండ్రుల్లోనూ ప్రభుత్వ బడుల పట్ల



బైలింగ్వల్ విధానంలో ముద్రించిన పుస్తకాలు

ఉండే చిన్నచూపును పోగొట్టారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతిగృహాలు..ఇలా అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లోనూ విద్యార్థులందరికీ ఈ ప్రభుత్వం యూనిఫాం దుస్తులను అందజేస్తోంది.

నాడు చంద్రబాబు హయాంలో డ్రాపౌట్లు..

టీడీపీ హయాంలో ప్రైవేట్ స్కూల్స్‌తో పాటు..ప్రభుత్వ బడుల్లోనూ చదువుకునే పరిస్థితి లేక డ్రాపౌట్ల సంఖ్య పెరిగేది. నేడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ పరిస్థితిని పూర్తిగా మార్చింది. అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, నాడు-నేడు వంటి పథకాలు అమలు చేస్తూ విద్యార్జన కోసం బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఎవరిపైనా ఆధారపడకుండా..



వారి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపకుండా.. పెన్ను, పుస్తకాల కోసం ఎదురు చూడకుండా విద్య, అందుకు అవసరమైన ఉపకరణాలన్నీ ప్రభుత్వం నుంచే తమ హక్కుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పొందుతున్నారు. ఇది వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది. చంద్రబాబు హయాంలో ఒకరిపై ఆధారపడుతూ ఆత్మన్యూనతకు గురయ్యే దుస్థితి నుంచి..నేడు స్థిరమైన ఆత్మవిశ్వాసం పొందుతున్నారు.

చదువు బెంగ తీరింది



మాది వ్యవసాయ కూలీ కుటుంబం. ఆదాయం అంతంతమాత్రమే. మాకు ఇద్దరు అమ్మాయిలు. సాత్విక, ధనిస్విత. గతంలో పిల్లల్ని చదివించలేమనే బెంగ ఉండేది. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాను. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక చదువు బెంగ తీరింది. బ్యాగ్‌లు, యూనిఫారం, బూట్లు, పుస్తకాలు తదితరవన్నీ సమకూర్చుతున్నారు. అమ్మఒడి కింద ఆర్థిక సాయం చేస్తున్నారు. సర్కారు బడులు అంటే ఇంతకు ముందులా లేవు. నేను గర్వంగా గవర్నమెంట్ స్కూల్‌లో చదివిస్తున్నా అని చెబతాను.

– చింతల అరుణ, సీతంపేట గ్రామం, ఎస్.కోట మండలం

పేదల కష్టాలు జగనన్నకు తెలుసు



ముఖ్యమంత్రి జగనన్నకు పేదల కష్టాలు తెలుసు. పిల్లలు చక్కగా చదువుకుంటే కుటుంబాలు బాగుపడతాయన్న ఆలోచనతో.. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే సర్కారు బడులను బలోపేతం చేశారు. కార్పొరేట్ స్థాయిలో సదుపాయాలు సమకూర్చారు. సమస్త విద్యాసామగ్రిని సమకూర్చుతున్నారు. మా పిల్లలు భాగ్యశ్రీ, కుమారుడు చరణ్ తేజ చక్కగా ధర్మవరం ప్రభుత్వ బడిలో చదువుకుంటున్నారు. ఆదే మాకు పదివేలు. ఈ స్థాయిలో పేద పిల్లల కోసం ఆలోచించే నాయకుడు ఎవరూ లేరు.

– గర్రెడ్డి అర్చన, ధర్మవరం గ్రామం, ఎస్.కోట మండలం

మూడేళ్లుగా జగనన్న విద్యాకానుకుల పంపిణీ ఇలా.. (నియోజకవర్గాల వారీగా..)

	2020-21		2021-22		2022-23	
నియోజకవర్గం	విద్యార్థులు	జగనన్న కిట్‌లకు నిధులు రూ.కోట్లు	విద్యార్థులు	జగనన్న కిట్‌లకు నిధులు రూ.కోట్లు	విద్యార్థులు	జగనన్న కిట్‌లకు నిధులు రూ.కోట్లు
బొబ్బిలి	22,977	3,51,77,787	25,060	4,32,53,560	22,051	4,33,08,164
చీపురుపల్లి	24,319	3,72,32,389	26,132	4,51,03,832	23,562	4,62,75,768
గజపతినగరం	24,012	3,67,62,372	25,569	4,41,32,094	26,030	5,11,22,920
నెల్లిమర్ల	28,754	4,40,22,374	31,060	5,36,09,560	38,384	5,57,46,176
ఎస్.కోట	18,122	2,77,44,782	19,246	3,32,18,596	16,506	3,24,17,784
విజయనగరం	15,288	2,34,05,928	17,209	2,97,02,734	16,894	3,31,79,816

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర స్పోక్స్‌పర్సన్‌గా రేగాన


రేగాన శ్రీనివాసరావు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సీతారామునిపేట గ్రామానికి చెందిన రేగాన శ్రీనివాసరావుకు వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర విభాగంలో చోటు దక్కింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రేగాన శ్రీనును వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర స్పోక్స్ పర్సన్‌గా నియమిస్తూ ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీఎం జగనన్నతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమైందన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ఎస్సీలు ఆత్మ గౌరవంతో జీవిస్తున్నారన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర పదవిని కట్టబెట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, సహకరించిన జిల్లా ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి..


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంబంగి, డాక్టర్ అజయ్

బాడంగి: మండలంలోని పింద్రంగివలస శివారు గ్రామమైన రౌతువానివలసకు చెందిన టీడీపీ కార్యకర్తలు పలువురు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆదివారం ఆ గ్రామానికి వెళ్లినప్పుడు ఆయన సమక్షంలో వారు పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ రావాడ గౌరమ్మ, భర్త తిరుపతిరావు ఆధ్వర్యంలో వీరు చేరారు. డాక్టర్ పోల అజయ్, జిల్లా జేసీఎస్ కన్వీనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జామిలో...


ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కుద్దుపాలెం గ్రామస్తులు

జామి: మండలంలోని అలమండ పంచాయతీ కుద్దిపాలెం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కుద్దిపాలెం గ్రామంలో వారందరికి వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. యలమంచిలి దేముడు, కోన సురేష్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, మాజీ ఎంపీపీ కాకర్లపూడి సూరిబాబురాజు, ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, ఉప సర్పంచ్ లగుడు దేముడు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి బీఎస్పీ నాయకుడు


బీఎస్పీ ఎస్.కోట నియోజకవర్గం ఉపాధ్యక్షుడు చైతన్యకుమార్‌కు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: బహుజన సమాజ్‌వాది పార్టీ శృంగవరపుకోట నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గాలి చైతన్యకుమార్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో శనివారం చేరారు. కొత్తవలస మండలం అర్ధన్నపాలెం గ్రామ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద చైతన్యకుమార్‌కు పార్టీ కండువా వేసి కడుబండి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పేదలకు మేలు జరుగుతోందని, అందుకే పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు. జామి మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ పాల్గొన్నారు.

మద్యం సీసాల సీజ్

గజపతినగరం: లోగిశ గ్రామానికి చెందిన బొత్స చక్రి మద్యం సీసాలను తరలిస్తుండగా చంపావతి నది బ్రిడ్జి వద్ద ఆయనను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ యు.మహేష్ తెలిపారు. ఆదివారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడారు. బొత్స చక్రి మద్యం వ్యాపారం నిమిత్తం 12 మద్యం సీసాలను గజపతినగరం నుంచి లోగిశ గ్రామానికి తరలిస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకొని మద్యం సీసాలను సీజ్ చేసి ఆదివారం రాత్రి కేసును నమోదు చేసినట్లు చెప్పారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹130	₹230	₹240

రుణమాఫీ పేరుతో మాయ!

- నాడు వ్యవసాయం దండగ అంటూ చంద్రబాబు వ్యాఖ్యలు
- రుణమాఫీ అంటూ మోసం
- మళ్లీ అబద్ధాలు చెప్పేందుకు వస్తున్న చంద్రబాబుపై నిప్పులు చెరుగుతున్న రైతన్నలు
- జిల్లాలో 90 వేల మందిని మోసం చేసిన చంద్రబాబు



శృంగవరపుకోట: వ్యవసాయం దండగంటూ వ్యాఖ్యలు చేసినా.. అందరికీ అన్నంపెట్టే రైతన్నంటే చిన్నచూపుచూసినా.. ఉచిత విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు పెట్టినా.. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో రైతుల రుణాలు మాఫీ చేస్తానంటే టీడీపీ అధినేత చంద్రబాబును నమ్మారు. రుణభారం నుంచి విముక్తి లభిస్తుందని ఆశించారు. చివరికి వారి ఆశలు అడియాసలే అయ్యాయి. చంద్రబాబు నిజస్వరూపం చూపించడంతో రైతన్నలు కుంగిపోయారు. ఐదేళ్లు మదన పడ్డారు. అప్పులకు చక్రవడ్డీలు చెల్లించారు. చాలా మంది రైతులు అప్పుల భారం తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డారు. టీడీపీ హయాంలో ఒకే ఏడాది ఏపీలో 628 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటూ నాటి కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్ రాజ్యసభలోనే ప్రకటించారు. బాబు మోసపూరిత పాలనకు 2019లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పారు. అదే చంద్రబాబు మళ్లీ రైతులను ఉద్ధరిస్తానంటూ వ్యాఖ్యలు చేస్తుంటే 'నిన్ను నమ్మం బాబూ' అంటూ నినదిస్తున్నారు. చంద్రబాబు మోసపూరిత పాలనను రచ్చబండలపై చర్చిస్తున్నారు. ఉచిత హామీలిచ్చి మోసంచేసే టీడీపీ నాయకుడిని నమ్మితే నట్టేట మునిగిపోతామంటూ వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లాలో 90వేల మంది రైతులకు చెందిన రూ.114.06 కోట్లు మాఫీ చేయకుండా చంద్రబాబు ఎగ్గొట్టాడని గుర్తుచేసుకుంటున్నారు.

రైతన్నకు దన్నుగా జగనన్న

జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నకు అండగా నిలిచారు. వ్యవసాయాన్ని పండగగా మార్చారు. ఊరూరా ఆర్‌బీకేలు ఏర్పాటుచేసి విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు సేవలను అక్కరకు తెచ్చారు. ఏటా వైఎస్సార్ రైతుభరోసా కింద రూ.13,500 పెట్టుబడి సాయం అందిస్తూ సాగును ప్రోత్సహించారు. పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద రైతు తరఫున ప్రభుత్వమే ప్రీమియం చెల్లించేలా ఏర్పాట్లు చేశారు. విపత్తుల సమయంలో రైతన్నకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. నేడు పొరుగు రాష్ట్రాలు సైతం మన రాష్ట్రంలోని ఆర్‌బీకే వ్యవస్థలను అధ్యయనం చేస్తున్నాయంటే 58 నెలల కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంలో తెచ్చిన విప్లవాత్మక మార్పులే కారణం.

ఉచిత హామీలకు మోసపోయాం



2014లో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు పదవిలోకి వచ్చాక రైతు కుటుంబాలను మోసం చేశాడు. ఆయన హామీలను నమ్మి అప్పుతీర్చలేదు. వడ్డీలు పెరిగిపోయాయి. అప్పు తీర్చేందుకు ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం వైఎస్సార్ రైతు భరోసా కాస్త రైతులను ఆదుకుంటోంది. రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు, ఎరువులు ఇవ్వడంతో మేలు జరిగింది.

– కందిపల్లి పెదనాయుడు, భర్తవానిపాలెం, రైతు, వేపాడ మండలం

నిలువునా ముంచేశాడు..



కొత్తవలస గ్రామీణ బ్యాంకులో 2013 సంవత్సరంలో రూ.80వేలు పంట రుణం తీసుకున్నాను. 2014లో జరిగిన ఎన్నికలకు ముందు చంద్రబాబు రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రుణ వాయిదాలను బ్యాంకుకు చెల్లించ లేదు. తీరా చంద్రబాబు పాలన పూర్తయినా రుణమాఫీ చేయలేదు. అప్పు తడిసిమోపెడైంది. ఇలాంటి తప్పుడు హామీలను ఇచ్చి రైతన్నను మోసంచేయడం వల్లే చంద్రబాబునాయుడు ఓడిపోయాడు. రైతుల ఉసురు ఊరకనే పోదు.

– ఎం.రమణ, కళ్లేపల్లి గ్రామం, లక్కవరపుకోట మండలం

చంద్రబాబు మా కొంప ముంచాడు



నా పేరు వేచలపు అమ్మాజీ. మాది వేపాడ మండలంలోని చినగుడిపాల గ్రామం. వ్యవసాయమే జీవనాధారం. 2014 ఎన్నికల్లో రైతు పంట రుణాలు మాఫీ చేస్తామంటే చంద్రబాబుకు ఓటేశాం. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల్ని మోసంచేశారు. రుణాలు మొత్తం మాఫీ చేస్తామని చెప్పి రెండు సార్లు కంటితుడుపు చర్యలు చేపట్టారు. వడ్డీతో అప్పుచెల్లించాల్సి వచ్చింది.

బాబు హామీలు నీటి మీద రాతలే..



2012వ సంవత్సరంలో లక్కవరపుకోట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రూ.75 వేలు పంటల రుణాన్ని తీసుకున్నాను. చంద్రబాబు 2014 ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో నేను చాలా సంతోషించాను. పంటలు సక్రమంగా పండలేదు. రుణం మాఫీ అవుతుందని ఆశపడ్డాను. తీరా చంద్రబాబు 2019 నాటికి పదవిలోంచి దిగిపోయినా రుణం మాఫీ కాలేదు. వడ్డీతో కలిపి బ్యాంకు చెల్లించాను. చంద్రబాబు ఏ హామీ ఇచ్చినా నీటిమీద రాతలే అని తేలిపోయింది.

– గురి వెంకటరమణ, రైతు, తామరాపల్లి గ్రామం, లక్కవరపుకోట మండలం

అప్పు తీరలేదు..



నేను బ్యాంకులో 50వేలు రుణం తీసుకున్నాను. చంద్రబాబునాయుడు రైతుల రుణమాఫీ చేస్తానని చెప్పడంతో అప్పుతీర్చలేదు. ఆయన మాఫీ చేయకపోవడంతో వడ్డీ పెరిగిపోయింది. భారంగా మారింది. రైతులందరూ చైతన్యవంతమయ్యారు. మోసపూరిత మాటలు నమ్మే పరిస్థితి ఉండదిక.

– రొంగలి రామ్మూర్తి, రైతు, జాగరం గ్రామం

• ప్రచార జోరు

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో అభ్యర్థులు ప్రచార జోరు పెంచారు. గ్రామం నుంచి పట్టణం వరకు ఇంటింటా కలియతిరుగుతూ ఓటర్లను ఓటు కోసం అభ్యర్థిస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


బొబ్బిలి: పట్టణంలోని 20వ వార్డులో ఎమ్మెల్యే శంబంగి ఎన్నికల ప్రచారం


గజపతినగరం రూరల్: మరుపల్లిలో ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య


నెల్లిమర్ల రూరల్: దన్నానపేట ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు


సంతకవిటి: మామిడిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్, జెడ్పీ వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు


జామి: శిరికిపాలెం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జగన్‌మోహన్‌రెడ్డికే ఓటేస్తా..

- నేను ఇప్పటివరకూ టీడీపీ
- జగన్ పాలన చూసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తా..
- ఎన్నికల ప్రచారంలో మనసులో మాట వెల్లడించిన టీడీపీ మాజీ ఎంపీటీసీ లక్ష్మణరావు


తన మనసులో మాటను వైఎస్సార్‌సీపీ నాయకులు ఎదుట వెల్లడిస్తున్న టీడీపీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు చాపా లక్ష్మణరావు

రాజాం/సంతకవిటి: నేను ఇంతవరకూ ఎన్నో పార్టీలు, ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాను. ఎంతమంది ఒత్తిడిచేసినా ఇప్పటివరకూ తెలుగుదేశం పార్టీని వీడలేదు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి లాంటి మహాత్ముడు పాలనలో కూడా నా మనసు మారలేదు. కానీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా చేసిన పాలన నన్ను మంత్రముగ్ధున్ని చేసింది. పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందించారు. అందులోకి నాలాంటి కరడుకట్టిన టీడీపీ కార్యకర్తకు కూడా రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు వచ్చాయి. నా విషయం పక్కన పెడితే.. అన్నెంపున్నెం తెలియక ఆ క్షణానికి ఎన్నికల్లో బొక్కాలు చించుకుని పరుగెత్తే ఎంతో మంది పేదవాళ్లు తరువాతి కాలంలో రాజకీయ నేతల కక్షసాధింపులో సంక్షేమ పథకాలు అందక అవస్థలు పడిన సందర్భాలు చూశాను. అటువంటి వారికి కూడా జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో పార్టీలకు అతీతంగా న్యాయం జరిగింది. సంక్షేమ పథకాల లబ్ధిపొందిన ఏ ఒక్కరు ఫ్యాన్ గుర్తును కాదని ఇతర పార్టీలకు ఓటు వేయరు. అలా వేస్తే వారికి పుట్టగతులు ఉండవు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగవు. నేను గ్రామ స్థాయిలో రాజకీయం జరిగే సమయంలో ఆలోచిస్తానేమో. ఇప్పుడు మాత్రం ఎంతమంది చెప్పినా నా మనస్సును గెలుచుకున్న జగన్‌మోహన్‌రెడ్డికే ఓటు వేస్తాను. తన స్వార్థం చూసుకున్నవాడు రాజకీయనాయకుడు అవుతాడు. పది మంది పేదల బతుకులు గురించి ఆలోచించేవాడు రాజు అవుతాడు. ఈ దఫా ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డే రాజు. నాలాంటి చాలా మంది అభిప్రాయం ఇదే. మే 13న జరిగే ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపిస్తుందంటూ సంతకవిటి మండలం సురవరం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు చాపా లక్ష్మణరావు తన మనసులోని భావనను వ్యక్తంచేశారు. గ్రామంలో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో తన వద్దకు ఓటు అడిగేందుకు వచ్చిన జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గురుగుబెల్లి స్వామినాయుడు, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, జేసీఎస్ కన్వీనర్ రాగోలు రమేష్ నాయుడు, ఎంపీటీసీ కనకల సన్యాసినాయుడుల ఎదుట తన మనసులో మాట చెప్పారు.

విధి వెంటాడింది..

- లారీ ఢీకొని వివాహిత మృతి
- లారీ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు
- నా భార్య చనిపోతుంది.. ఎవరైనా కాపాడరా...
- చివరి క్షణంలో భర్త ఆర్తనాదాలు


అనురాధ (ఫైల్)


ఘటనా స్థలంలో అనురాధను రక్షించేందుకు యత్నిస్తున్న స్థానికులు

పాలకొండ రూరల్: తమ కుటుంబంలో జరగనున్న ఓ శుభకార్యం గురించి ముచ్చటించుకుంటూ ద్విచక్ర వాహనంపై వస్తున్న భార్యాభర్తలను విధి వెంటాడింది. లారీ రూపంలో మృత్యువు దూసుకొచ్చి ఢీకొంది. ఇద్దరూ కింద పడిపోయారు. భర్త తేరుకొని చూసేసరికి కళ్ల ముందే భార్య అచేతన స్థితిలోకి వెళ్లిపోతున్న ఉద్వేగ క్షణాల్లో ఎవరైనా... నా భార్యను కాపాడండి.. అంటూ ఆ భర్త చేసిన ఆర్తనాదాలు మిన్నంటాయి. ఇంతలోనే భార్య మృత్యు ఒడిలోకి జారుకుంది. క్షణాల్లో వాతావరణం విషాదంగా మారిపోయింది. వివరాల్లోకి వెళ్తే... కొమరాడ మండలం విక్రాంపురం గ్రామానికి చెందిన బోటు శ్రీనివాసరావు తన పెద్ద కుమార్తె సీమంతానికి సంబంధించి బంధువులను పిలిచేందుకు భార్య అనురాధ(41)తో కలసి ద్విచక్ర వాహనంపై ఆదివారం సరుబుజ్జిలి పయనమయ్యారు. పాలకొండ పట్టణంలోని పాత ఆంధ్రా బ్యాంకు సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ వెనుక భాగం వారి వాహనాన్ని బలంగా ఢీకొంది. దీంతో బైక్‌పై వెనుక కూర్చున్న అనురాధ ఉన్న ఫలంగా పడిపోయింది. ఆమె ముఖంపై బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే ప్రాణం విడిచింది. ఘటనను చూసిన స్థానికులు వెంటనే స్పందించి సపర్యలు చేసినా ఫలితం లేకపోయింది. తన కళ్ల ముందే కట్టుకున్న భార్య ప్రాణం విడవడంతో శ్రీనివాసరావు గుండెలవిసేలా రోదించాడు. శ్రీనివాసరావు రోదనలు చూపరులను కంటతడి పెట్టించాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఎన్.ప్రశాంతకుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. భర్త శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజేష్ నామినేషన్‌కు తరలిరండి


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు

- 24న నామినేషన్
- వైఎస్సార్‌సీపీ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు

రాజాం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ నామినేషన్ ఈ నెల 24న రాజాంలో వేయనున్నారని, పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని దేవీ – శ్రీదేవీ కల్యాణ మండపంలో నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులతో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న విజయనగరంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం బస్సు యాత్ర జరగనుందని, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజాంలో ఈ నెల 24న జరగనున్న రాజేష్ నామినేషన్ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలన్నారు. 24న ఉదయం 10 గంటలకే రాజాం చేరుకోవాలని కోరారు. నామినేషన్‌కు వచ్చే వారితో మన విజయం ముందే ఖాయమనేది బయట ప్రపంచానికి తెలిసేలా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలు తరలిరావాలన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, పార్టీ పరిశీలకుడు కేవీ సూర్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గేదెల వెంకటేశ్వరరావు, పార్టీ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, గురుగుబెల్లి స్వామినాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, కరణం సుదర్శనరావులు, ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, జెడ్పీటీసీ బండి నర్సింహులు, వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, యాలాల వెంకటేష్, నక్క వర్షిణిలు, జేసీఎస్ కన్వీనర్లు పాలవలస గోపి, కామోదుల శ్రీనివాసరావు, కింజరాపు సురేష్, రాగోలు రమేష్‌నాయుడు, కిమిడి ఉమామహేశ్వరరావులు, ఏఎంసీ మాజీచైర్మన్ సిరిపురపు కుమారస్వామినాయుడు, పెద్ద ఎత్తున పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు వడదెబ్బ

- రోడ్డు పక్కకు ఒరిగిపోయిన బస్సు
- తప్పిన పెనుప్రమాదం


రోడ్డుకు పక్కగా ఒరిగిపోయిన ఆర్టీసీ బస్సు


పీహెచ్‌సీలో వైద్యసేవలు పొందుతున్న డ్రైవర్ ఆసిఫ్

భామిని: శ్రీకాకుళం డిపో పల్లె వెలుగు బస్సు భామిని మండలంలోని బాలేరు–దిమ్మిడిజోల గ్రామాల మధ్య ఏబీ రోడ్డు పక్కగా ఒరిగిపోయింది. ఆదివారం జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. ఆర్టీసీ బస్సు నడుపుతున్న డ్రైవర్ తీవ్ర వడదెబ్బకు గురై అపస్మారక స్థితికి చేరడంతో నడుస్తున్న బస్సు రోడ్డుపక్కకు ఒరిగిపోయింది. అయితే డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. బత్తిలి నుంచి కొత్తూరు వెళ్తున్న బస్సు దిమ్మిడిజోల దాటిన క్రమంలో డ్రైవర్ ఆసిఫ్‌కు వడదెబ్బ తగిలి కళ్లు తిరుగుతుండంతో ప్రమాదాన్ని గుర్తించి బస్సులోని 18 మంది ప్రయాణికులను కిందికి దింపేశాడు. వెంటనే రోడ్డు పక్కకు బస్సు తీస్తుండగా డ్రైవర్ ఆసిఫ్ అపస్మారక స్థితికి చేరుకోవడంతో బస్సు అదుపు తప్పి తుప్పల్లోకి వెళ్లి ఒరిగిపోయింది. అపస్మారక స్థితిలో ఉన్న డ్రైవర్‌ను కిందికి దించి 108 అంబులెన్స్ రప్పించి భామిని పీహెచ్‌సీకి తరలించగా వైద్య సేవలు అందించడంతో ఆరోగ్యం కుదుట పడింది. బస్సులో నుంచి దించిన ప్రయాణికులను తరువాత వచ్చిన ఆర్టీసీ బస్సులో కండక్టర్ ఎక్కించారు.